సింహగిరి క్షేత్ర వైభవం గ్రంథావిష్కరణ



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న దేవస్థానం ఈవో త్రినాథరావు తదితరులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి క్షేత్ర వైభవంపై నగరంలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన ఆధ్యాత్మిక రచయిత, ఏయూ రిటైర్డ్ ప్రొఫెసర్ పెనుమత్స సోమరాజు రచించిన గ్రంథాన్ని మంగళవారం దేవస్థానం ఈవో వి.త్రినాథరావు ఆవిష్కరించారు. దేవాలయం స్థాపన, అభివృద్ధి చేసిన పాలకులు, పూజా కార్యక్రమాలకు లోటులేకుండా చూసిన మహా దాతలు, ఆధునిక కాలంలో వచ్చిన మార్పులు తదితర అంశాలను గ్రంథంలో పొందుపరిచినట్టు రచయిత సోమరాజు తెలిపారు. దేవస్థానం స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ట్రస్ట్‌బోర్డు సభ్యులు దినేష్‌రాజ్, శ్రీనివాసరావు, శ్రీదేవివర్మ, కృష్ణమూర్తి పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం



దాతకు బాండ్ అందజేస్తున్న సూపరింటెండెంట్ సునీల్

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం శాశ్వత అన్నప్రసాద పథకానికి మంగళవారం నగరంలోని మహారాణిపేట ప్రాంతానికి చెందిన భవిరిశెట్టి వెంకట సత్య రాంప్రసాద్ రూ.లక్ష విరాళం ఇచ్చారు. సంబంధిత విరాళాన్ని నగదురూపంలో ఆలయంలో సూపరింటెండెంట్ సునీల్‌కు అందజేశారు. దేవస్థానం తరఫున దాతకు బాండ్ అందజేసి స్వామివారి దర్శనం కల్పించారు.

సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు



సింహాచలం: అడవివరందరి విజినిగిరిపాలెంలోని ఉమాచంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో వేంజేసిన వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి మంగళవారం అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ద్వాదశి సోదరులు, ఉదయ్‌కృష్ణశర్మ పూజలు నిర్వహించారు.

జగనన్న సురక్షతో ప్రజలకు మేలు



అర్హులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న జగనన్న సురక్ష కన్వీనర్ కొటాన రాము

పరవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మిశ్రీనివాసరావు పిలుపునిచ్చారు. భర్నికం, తానాం గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా యూజర్ చార్జీలు లేకుండా 11 రకాల ఉచిత సేవలు పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఆదాయ, కుల, జనన, మరణ, ఎం.ఎఫ్.సి ధ్రువపత్రాలు, కొత్త రేషన్ కార్డులు, హౌస్ హోల్డ్స్ విభజన వంటి సేవలను ఉచితంగా పొందవచ్చునన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల కోసం నాయకులు తమ ఇళ్ల చుట్టూ తిప్పించు కొని ప్రజలను అవస్థలకు గురి చేసే వారని విమర్శించారు. ప్రస్తుతం వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి తలుపు తట్టి ప్రజలకు అవసరమైన పథకాలు అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, నియోజకవర్గ జగనన్న సురక్ష కన్వీనర్ కొటాన రాము, వైస్ ఎంపీపీ బి.నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, భర్నికం, తానాం సర్పంచులు పెదిశెట్టి పూజశేఖర్, కన్నూరు దేవివెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, మండల జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, ఎంపీడీవో వి.హేమసుందర్రావు, తహసీల్దారు పి.కనకారావు, హేమంత్, బొద్దపు చిన్నారావు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత అల్లూరి



అల్లూరి చిత్ర పటం ముందు నివాళులర్పిస్తున్న ఎంపీడీవో హేమసుందర్రావు



విప్లవ వీరుడికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు



అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రామునాయుడు

పరవాడ: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126 జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఫార్మాసిటీలో అల్లూరి చిత్రపటానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ పూలమాలు వేసి నివాళులర్పించారు. 27 ఏళ్ల వయస్సులోనే దేశం కోసం ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. పీడిత ప్రజల సమస్యల విముక్తి కోసం పోరాటం చేయడమే ఆయనకిచ్చే నివాళి అని గనిశెట్టి పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.చిన్నారావు, కె.పైడిరాజు, ఎం.రాము, అప్పారావు, అప్పలరాజు పాల్గొన్నారు.

- ఎంపీడీవో కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి ఎంపీడీవో హేమసుందర్రావు ఉద్యోగులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐద్వా ఆధ్వర్యంలో అల్లూరి జయంతి నిర్వహించారు. ఐద్వా అధ్యక్షురాలు పి.మాణిక్యం మాట్లాడుతూ అల్లూరిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ నారాయణరావు అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సింహాచలం: బ్రిటిష్ వాళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన మహా వీరుడు అల్లూరి సీతారామరాజు అని బీజేపీ పెందుర్తి అసెంబ్లీ కన్వీనర్ గొర్లె రామునాయుడు అన్నారు. పెందుర్తి బీజేపీ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి రామునాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర అచ్చంనాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ



నటరాజన్ మణికంఠన్ హరన్

పరవాడ: విజయవాడలో ఎన్టీఆర్ జిల్లా బాక్సింగ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ స్టేట్ చాంపియన్‌షిప్ పోటీల్లో పి.బోనంగి సంస్కృతి గ్లోబల్ పాఠశాల 11 తరగతి విద్యార్థి నటరాజన్ మణికంఠన్ హరన్ 80 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించాడని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. సీతాలక్ష్మి చెప్పారు. ఈ నెల 8 నుంచి 14 వరకు అరుణాచల్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. హరన్‌ను పాఠశాలలో మంగళవారం పాఠశాల డైరెక్టర్ పి.సూర్యనారాయణరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో సీఈవో కె. నిశాంత్, కోఆర్డినేటర్ రామలక్ష్మి, స్పోర్ట్స్ డైరెక్టర్ జి.మధుబాబు, కోచ్‌లు మనీష్, రమ్య, కృష్ణవేణి పాల్గొన్నారు.

వంగవీటి రంగాకు ఘన నివాళి



రంగా విగ్రహానికి పూలమాల వేస్తున్న కర్రి అప్పలస్వామి తదితరులు

సింహాచలం: అడవివరం ప్రధాన రహదారిలో పైడితల్లి ఆలయం వద్ద ఉన్న రంగా విగ్రహానికి అడవివరం కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, ఉపాధ్యక్షుడు బంటుబిల్లి మహేష్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కర్రి సత్తిబాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రంగా అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు.

- భీమిలి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పంచకర్ల సందీప్ కూడా అడవివరంలోని రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రంగా విగ్రహం ఏర్పాటుకు పాత గోశాల జంక్షన్‌లో స్థలం కేటాయించాలని కోరారు.

వరి విత్తనాల పంపిణీ



రైతులకు వరి విత్తనాలు అందజేస్తున్న సర్పంచ్ సాలాపు మీనా తదితరులు

సబ్బవరం: రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని గొటివాడ సర్పంచ్ సాలాపు మీనా అన్నారు. రైతు భరోసా కేంద్రంలో రైతులకు వరి విత్తనాలను ఆమె మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయం పరిధిలోని రైతులకు కావాల్సిన విత్తనాలు,ఎరువులు,పురుగుల మందులు కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సోనామసూరి,సాంబామసూరి,శ్రీకాకుళం సన్నాలు రకాలు సుమారు 65 క్వింటాళ్ల రైతు భరోసా కేంద్రంలో సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఏఈవో బాలరాజు, పంచాయతీ కార్యదర్శి మహేంద్రరెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా పాదాలమ్మ, బంగారమ్మ పండగ



పాదాలమ్మకు పూజలు నిర్వహిస్తున్న కాలనీ వాసులు



బంగారమ్మతల్లి

సింహాచలం: పాత గోశాల వద్ద ఉన్న సింహగిరి పునరావసుల కాలనీలో కొలువుదీరిన పాదాలమ్మ, బంగారమ్మ అమ్మవార్ల పండగను మంగళవారం వైభవంగా నిర్వహించారు. కాలనీ నిర్వాసితులు, అడవివరం నిర్వాసితులు అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. మహిళలు పసుపుకుంకుమలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పులివేషాలు, తీన్‌మార్‌డ్యాన్స్‌లు, కోలాట ప్రదర్శనలతో అనుపు మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు.

సబ్బవరం ఎంఈవో-1గా లక్ష్మణరావు



సబ్బవరం: సబ్బవరం మండల విద్యాశాఖాధికారి-1గా శ్యామల లక్ష్మణరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి-2 సత్యనారాయణమూర్తి మిగిలిన సిబ్బందితో కలిసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని చెప్పారు. విశాఖ రైల్వే న్యూకాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తూ పదోన్నతిపై ఎంఈవోగా వచ్చారు.

నేడు అసకపల్లి, పైడివాడ అగ్రహారంలో జగనన్న సురక్ష

సబ్బవరం: మండలంలోని అసకపల్లి,పైడివాడ అగ్రహారం సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమేష్ నాయుడు తెలిపారు. అసకపల్లి సచివాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో..పైడివాడ అగ్రహారంలో ఎంపీడీవో రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించే కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రేపు పెంపుడు కుక్కలకు టీకాలు

సింహాచలం: ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా గురువారం పెందుర్తి పశు వైద్యశాలలో కుక్కలకు ఉచితంగా టీకాలు వేయనున్నట్టు పశు వైద్యాధికారి డాక్టర్ జగన్‌మోహన్‌రావు మంగళవారం తెలిపారు. పెంపుడు కుక్కల యజమానులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మర్యాద పూర్వక కలయిక



బొడ్డేడ ప్రసాద్‌ను జ్ఞాపికతో సత్కరిస్తున్న పాలిశెట్టి సురేష్ రాజ్

సబ్బవరం: వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్‌ను మండలంలోనిలగిశెట్టి పాలేనికి చెందిన పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.అనకాపల్లి జిల్లా కేంద్ర పార్టీ కార్యాలయంలో బొడ్డేడను సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



న్యాయ విశ్వవిద్యాలయం కూడలిలో తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ రంగనాథం

సబ్బవరం: వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలని సీఐ రంగనాథం సూచించారు. మండలంలోని పలు ప్రధాన కూడళ్లలో మంగవారం ఆయన విస్తృతంగా వాహన తనిఖీలను చేపట్టారు. వారి వద్ద ఉన్న రికార్డులను పరిశీలించారు. ట్రిపుల్ రైడింగ్,హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడిపేవారు, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ ఎల్. సురేష్,సిబ్బంది పాల్గొన్నారు.

వంతెన పనుల పరిశీలన

పెదగంట్యాడ: వంతెన నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి సూచించారు. రూ.40 లక్షలతో అప్పికొండ గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న వంతెన పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ అప్పికొండ గ్రామస్తులఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నిధులు మంజూరు చేయించామన్నారు.వెంటనే పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు.

వైభవంగా నిత్య కల్యాణం



స్వామికి కంకణధారణ ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలుఎ అందజేశారు.